ప్రయివేట్, కార్పొరేట్ ఆస్పత్రుల జాతీయకరణ?!

- కేంద్రం ఆధీనంలోకి వైద్యవ్యవస్థ
- యోచిస్తున్న ఢిల్లీ పెద్దలు
- కరోనా నియంత్రణలో కోల్పోయిన ప్రతిష్ట
- తిరిగి పొందాలని యత్నం
- వైద్యసేవలు ఉచితంగా అందించేందుకు సమీక్ష

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి: దేశంలో ఆరోగ్య సంక్షోభం తలెత్తింది. దీన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించలేక పోతున్నాయి. ఇప్పటికే ఇవన్నీ చేతులెత్తేశాయి. ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు తగినన్ని వసతులు అందుబాటులో లేవు. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీని ప్రభుత్వాలు నియంత్రించలేక పోతున్నాయి. ఆఖరకు వ్యాక్సిన్ ధరల్ని కూడా కేంద్రం స్పష్టంగా నిర్దేశించలేని దుస్థితిని ఎదుర్కొంటోంది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు వ్యాక్సిన్ ధరల్ని వేర్వేరుగా నిర్ణయించడంపై సుప్రీంకోర్టు కూడా తన ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ధరలపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణ ఉండాలంటూ భారత సర్వోన్నత న్యాయస్థానం సూచించింది.

140కోట్ల జనాభా కలిగిన భారత్‌లో అవసరానికి తగినన్ని ప్రభుత్వ వైద్యశాలల్లేవు. దీంతో వైద్యరంగంలో ప్రైవేటు, కార్పొరేట్ పెత్తనం పెరిగింది. మహారాష్ట్రలో కొవిడ్ రోగుల నుంచి ఫీజుల్ని అధికంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాక్రే జారీ చేసిన హెచ్చరికల్ని అక్కడి ఆస్పత్రులు ఏమాత్రం పట్టించుకోలేదు. ఢిల్లీలో కేజ్రీవాల్ ఆదేశాల్ని కూడా రాజధానిలోని కార్పొరేట్ ఆస్పత్రులు బేఖాతరు చేశాయి. ఇందుకు కారణం వీటిపై కఠిన చర్యలు తీసుకునే అధికారాలు రాష్ట్రాలకు లేవు. ఇందుకు పలు నిబంధనలు అడ్డొస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులు రోగుల్ని దోచుకుతింటున్నాయన్న విషయం కేంద్రానికి తెలుసు. కానీ ఆధునిక వసతుల పేరిట వ్యవహారాన్ని చూసీచూడనట్లు వదిలేస్తోంది.

భారత్‌లో ఆది నుంచి వైద్య, ఆరోగ్య రంగాల పట్ల తగిన శ్రద్ధ కొరవడింది. ఈ రంగాలకు కేటాయింపులు పరిమితంగానే జరిగాయి. ఈ ప్రభావం ఇప్పుడు దేశం అనుభవిస్తోంది. కేంద్ర బడ్జెట్‌లో ప్రజల ఆరోగ్యంపై దేశస్థూల జాతీయోత్పత్తి విలువలో ఒక శాతానికి లోపే కేటాయిస్తున్నారు. అదే అమెరికా 9.6శాతం, బ్రెజిల్ 4, చైనా 2.9శాతాలు కేటాయిస్తున్నాయి. 2011తో పోలిస్తే 2020నాటికి భారత్‌లో 16కోట్ల జనాభా పెరిగింది. అయితే 2011నాటి ఆరోగ్య కేటాయింపులపై 2020నాటికి 13.25శాతం మాత్రమే కేంద్రం పెంచింది. దీంతో ఇప్పటికీ దేశంలోని ఆరోగ్య రంగం 72.1శాతం ప్రైవేటు, కార్పొరేట్ రంగంలోనే ఉంది.

దేశంలో మొత్తం 25,778 ఆస్పత్రులు ప్రభుత్వరంగంలో ఉన్నాయి. వీటిలో 7,13,986 పడకలు అందుబాటులో ఉన్నాయి. అలాగే 35,700 పడకలు ఐసీయూల్లో ఉన్నాయి. 17,850 వెంటిలేటర్లున్నాయి. ప్రైవేటు రంగంలో 43,486 ఆస్పత్రులున్నాయి. వీటిలో 11,80,000 పడకలున్నాయి. 59,264 ఐసీయూ పడకలు, 29,631 వెంటిలేటర్లున్నాయి. చండీఘర్, పుదుచ్చేరిల్లో మాత్రమే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల భాగస్వామ్యం సరిసమానంగా ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రైవేటు, కార్పొరేట్ వైద్యరంగ ఆధిపత్యమే కొనసాగుతోంది. ప్రైవేటు ఆస్పత్రుల్లో 69శాతం గుజరాత్, హర్యానా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, బీహార్, దాద్రా అండ్ హవేలి, డామన్ డియ్యూ, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌ల్లోనే ఉన్నాయి. మహారాష్ట్ర జనాభాలో దారిద్ర్యరేఖకు దిగువన 37శాతం జనాభా ఉన్నారు. అయితే ఈ రాష్ట్రంలోని మొత్తం ఆస్పత్రుల పడకల్లో 11.9శాతం మాత్రమే ప్రభుత్వ రంగంలో ఉన్నాయి. అలాగే ఉత్తర్ ప్రదేశ్‌లో దారిద్ర్యరేఖకు దిగువన 43శాతం మంది ప్రజలుంటే మొత్తం పడకల్లో 9.1శాతం మాత్రమే ప్రభుత్వరంగంలో ఉన్నాయి. బీహార్‌లో 51శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువనుంటే 13.8శాతం పడకలు మాత్రమే ప్రభుత్వ రంగంలో అందుబాటులో ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రైవే టు, కార్పొరేట్ ఆస్పత్రులు తప్ప ప్రభుత్వాస్పత్రులు ప్రజలకు అవస రమైన వైద్య సేవల్ని అందించలేక పోతున్నాయి. అలాగే ఈశాన్య రాష్ట్రాల్లోనూ ఇలాంటి పరిస్థితే స్పష్టమౌతోంది. దేశంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు ఏమాత్రం సరితూగడంలేదు. చైనా, ఫ్రాన్స్, ఇటలీ, రష్యా, దక్షిణాఫ్రికా, స్పెయిన్, యుఎస్‌ల్లో ప్రైవేటు ఆస్పత్రుల పెట్టుబడుల కంటే ప్రభుత్వరంగంలో వైద్య సదుపాయాలకు చేస్తున్న వ్యయం దాదాపు రెట్టింపునకు పైగా ఉంది. ప్రతి పదివేల మంది జనాభాకు యూఎస్‌లో 26.12మంది వైద్యులుంటే బ్రెజిల్‌లో 21.6, చైనాలో 19.7మంది వైద్యులున్నారు. భారత్‌లో ఇది 7.7మాత్రమే. అలాగే ప్రతి పదివేల మంది జనాభాకు అమెరికాలో 145.48 మంది చొప్పున నర్సులుంటే బ్రెజిల్‌లో 101.19, చైనాలో 26.6 మంది నర్సులున్నారు. భారత్‌లో ఇది 17.27 మాత్రమే ఉంది. ప్రభుత్వరంగంలో ప్రతి పదివేల మందికి అమెరికాలో 28.7, చైనాలో 43.1, బ్రెజిల్‌లో 20.9 పడకలుంటే భారత్‌లో 5.3మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో దేశంలో ప్రైవేటురంగం ఆధిపత్యం పెరిగింది. ఏటా భారత్‌లో 16నుంచి 17శాతం చొప్పున ఆస్పత్రుల ఆదాయం పెరుగుతోంది. 2017లో దేశవ్యాప్తంగా రూ.4.34 లక్షల కోట్ల వ్యాపారం చేసిన దేశీయ కార్పొరేట్ వైద్యరంగం 2021నాటికి రూ.7లక్షల కోట్లకు తన వ్యాపారాన్ని పెంచుకుంది. 2023నాటికి రూ.9.38 లక్షల కోట్లకు పెరగాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రస్తుతం దేశంలో పట్టణాల్లోని 66శాతం, గ్రామాల్లోని 23శాతం మంది ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లోనే వైద్య సేవలు పొందగలుగుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని ఈ రంగం ఆర్థిక మూలాల్ని విస్తరించుకుంటోంది. కొవిడ్ సమయంలో రోగుల్ని ఆర్థికంగా పిండేస్తోంది.

నేడు ఆస్పత్రులు...?

భారత్‌లో ప్రైవేటు, కార్పొరేట్ వైద్య రంగంలో అందుబాటులో ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో కాల జాతీయకరణ ఆవ శ్యకత ఏర్పడిందా? ఈ దిశగా దేశంలోని మేధావులు యోచిస్తున్నారు. కేంద్రం కూడా దీనిపై దృష్టిపెట్టింది. కొవిడ్ రెండో తరంగం దేశాన్ని అతలాకుతలం చేస్తోంది. భారత వైద్యవ్యవస్థ ఈ ఒత్తిడిని తట్టుకోలేక పోతోంది. రోజూ వేల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. కొత్తగా మూడు లక్షలకు పైగా కేసులు బయటపడుతున్నాయి. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలు కొవిడ్ రోగులతో తీవ్రంగానే సతమతమౌతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన వైద్య సేవలు ఏమాత్రం సరిపోవడంలేదు. ప్రభుత్వ వైద్యశాలల్లో పడకలు తగి నన్ని లేవు. వైద్యులు కూడా తగినంతమంది అందుబాటులో లేరు. పేదలకు ఆధునిక వైద్యం అందడంలేదు. వీరిపరిధిలో పోలిస్తే కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల దోపిడీని తట్టుకోలేకపోతున్నారు. కొవిడ్ అవకాశాన్ని కార్పొరేట్ వైద్యశాలలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. రోగుల్ని ఆర్థికంగా దోచేస్తున్నాయి. పడకల నుంచి మందుల వరకు పదిరెట్లకు పైగా ధరలు పెంచేశాయి. ముంబై, చెన్నై వంటి నగరాల నుంచి రెండో శ్రేణి నగరాలు, పట్టణాల్లో కూడా కొవిడ్ వైద్యానికి 8నుంచి 15లక్షల వరకు వసూలు చేస్తున్నాయి. కొవిడ్ రోగులకు అత్యవసర సమయంలో ఉపయోగించే రెమ్‌డిసివర్ వంటి ఇంజక్షన్లను వీలయినంత పెంచి అమ్ముతున్నాయి. ఆఖరకు మాస్కులు, పీపీఈ కిట్లు, చేసుకునే టాబ్లెట్లు, చేసే ఇంజక్షన్లు, సిరంజీల్ని కూడా అత్యధిక ధరలు పెట్టి కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని జనం జీర్ణించుకోలేక పోతున్నారు. వీరి ఆగ్రహాన్ని ప్రభుత్వాలపై కోపంగా మారుతోంది. ఇప్పటికే కేంద్రంపై ఆగ్రహం పెల్లుబికుతోంది. పలుచోట్ల రోగుల బంధువులు ఆస్పత్రులపై దాడులు చేస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాలను ఇప్పుడు జనాలకు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ దశలో దేశంలో ఆరోగ్య ఎమర్జెన్సీని ప్రవేశపెట్టాల్సిన అవశ్యకతపై చర్చలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్ని జాతీయకరణ చేయాలన్న ప్రతిపాదనలు వస్తున్నాయి. కనీసం కొవిడ్ తీవ్రత అదుపులోకి వచ్చేంత వరకైనా ఈ ఆస్పత్రుల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోకి తెచ్చుకుని నిర్వహిం చా ల్సిన అవసరంపై కేంద్రంలోని హోంశాఖ, ఆరోగ్యమంత్రిత్వశాఖలు సంయుక్తంగా అధ్యయనం నిర్వహిస్తున్నాయి.

నాడు బ్యాంకుల జాతీయకరణ...!

భారత్ 60వ దశకంలో వరుసగా రెండు యుద్ధాల్ని ఎదుర్కొంది. అలాగే రెండు అతిపెద్ద కరవులు కూడా భారత్‌ను ముంచెత్తాయి. ఈ దశలో స్థూల జాతీయోత్పత్తి ప్రతికూల దిశలో పయనించడం మొదలెట్టింది. దేశంలో ద్రవ్యోల్బణం పెరిగింది. విదేశీ మారకద్రవ్య నిల్వలు క్షీణించాయి. పేదరికం విలయతాండవం చేసింది. వ్యవసాయం నష్టాల్లో కూరుకు పోయింది. పేదలకు రుణాలు అప్పు ఇచ్చేందుకు కూడా అప్పటి బ్యాంకులు ముందుకు రాలేదు. ప్రభుత్వ పథకాల అమలుకు ఏమాత్రం సహకరించలేదు. 1951లో బ్యాంకులు జారీ చేసిన మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి ఇచ్చింది 2శాతం. 1967లో కూడా ఇది రెండు శాతం గానే ఉంది. అయితే 1951లో మొత్తం రుణాల్లో 34శాతం పారిశ్రామికవేత్తలకిస్తే 1967నాటికి ఇది 64.3శాతానికి పెరిగింది. దీంతో బ్యాంకుల సామాజిక నియంత్రణ అనే అంశాన్ని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ముందుకుతెచ్చారు. బ్యాంకుల్లో సామాజిక సంక్షేమం, ప్రైవేటు గుత్తాధిపత్యం నియంత్రణ, ప్రాంతీయ అసమానతలు, ప్రభుత్వ రంగానికి ఆర్థిక చేయూతే లక్ష్యంగా బ్యాంకుల జాతీయకరణ చేస్తున్నట్లు ప్రకటించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత కేంద్రం తీసుకున్న అతిపెద్ద ఆర్థిక నిర్ణయాల్లో ఇదే కీలకం. ఈ నిర్ణయం ఇందిరాగాంధీ ప్రతిష్టను దేశవ్యాప్తంగా ఇనుమడింపజేసింది. అప్పటికే దిగజారుతున్న ఆమె రాజకీయ ప్రాచుర్యాన్ని ఒక్కసారిగా పెంచేసింది.

నేనున్నానని...

- కరోనా కష్టకాలంలో పేషెంట్లకు, బాధిత కుటుంబాలకు అండగా కవిత
- కొవిడ్ హెల్ప్‌లైన్ సేవలపై హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహించిన కవిత
- ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పలువురితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్సీ
- కవిత సేవలపై సర్వత్రా ప్రశంసలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కరోనా కష్టకాలంలో పేషంట్లను, బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిండుమనసుతో ఆదుకుంటు న్నారు. గత ఏడాది లాక్ డౌన్ సమయంలో ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్న అనేక మంది కరోనా బాధితులకు, వలస కార్మికులకు, ఉద్యోగులకు సాయం అందించిన కవిత ప్రస్తుతం అదే పంథా కొనసాగిస్తున్నారు. కోవిడ్ పేషంట్లకు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలపై గురువారం హైదరాబాద్‌లో కవిత సమీక్ష నిర్వహించారు. హెల్ప్ లైన్ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలు ఆసుపత్రుల వైద్యులు, కరోనా పేషంట్లతో ఫోన్‌లో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. కరోనాను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని కవిత భరోసా ఇచ్చారు.

ప్రతి విజ్ఞప్తిని పరిశీలిస్తూ..

కాల్ సెంటర్లకు వచ్చే ప్రతి విజ్ఞప్తిని నేరుగా పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్సీ కవిత ఆసుపత్రుల్లో బెడ్లు, రెమ్‌డెసివిర్ ఇంజక్షన్లు, ఆక్సిజన్, వెంటిలేటర్ వంటి అన్ని విషయాలపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేస్తూ కరోనా పేషంట్లకు, వారి కుటుంబాలకు భరోసానిస్తున్నారు. నిజామాబాద్ ఆసుపత్రుల్లో బెడ్ అందుబాటులో లేని సమయంలో, బాధితులను త్వరితగతిన హైదరాబాద్ తరలించి మెరుగైన వైద్యం అందించేందుకు కవిత ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. హోం ఐసోలేషన్‌లో ఉన్న వారికి సైతం, హెల్ప్ లైన్‌కు ఫోన్ చేసిన వెంటనే మందులు, ఆహారం వంటి వాటిని నేరుగా పేషంట్ల ఇండ్లకు చేర వేస్తున్నారు. దీంతోపాటు ట్విట్టర్ వేదికగా వస్తున్న వినతులపైనా కవిత దృష్టి సారిస్తున్నారు. బాధితుల వివరాలను సంబంధిత అధికారులకు, ఆసుపత్రులకు షేర్ చేస్తూ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ఎమ్మెల్సీ కవిత కృషి చేస్తున్నారు. కవిత సేవలపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.

విపత్తు వేళ కవిత బాధితులకు కొండంత అండగా నిలుస్తున్నారు. నిజామాబాద్, హైదరాబాద్‌లలో ప్రత్యేక కోవిడ్ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేసిన కవిత సాయం కోరిన ప్రతీ ఒక్కరికీ చేయూతనిస్తున్నారు. అంతేకాదు ట్విట్టర్‌లో వచ్చిన విజ్ఞప్తులపై సైతం వెంటనే స్పందిస్తూ కరోనా బాధితులకు ఎమ్మెల్సీ కవిత భరోసా నిస్తున్నారు. కరోనా సెకండ్ వేవ్ మహారాష్ట్రలో తీవ్రంగా ఉంది. మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న

విపత్తు వేళ.. కొండంత అండ

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కరోనా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీంతో కరోనా విషయంలో ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు హైదరాబాద్ కార్యాలయంలో 04023599999 / 89856 99999, నిజామాబాద్ కార్యాలయంలో 08462 250666 ఫోన్ నెంబర్లతో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు కవిత. ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉండే ఈ కాల్‌సెంటర్లకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి ప్రతిరోజు పదుల సంఖ్యలో కరోనా బాధితులు సాయం కోసం సంప్రదిస్తున్నారు.

మినీ మునిసిపోల్స్ పోలింగ్ నేడే

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మినీ పురపోరుకు సర్వం సిద్ధమైంది. గ్రేటర్ వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు నకిరేకల్, కొత్తూరు, జడ్చర్ల, సిద్దిపేట మునిసిపాలిటీలకు శుక్రవారం పోలింగ్ జరగనుంది. రెండు కార్పొరేషన్లు, మరో ఐదు మునిసిపాలిటీల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జనగనుండగా, ఏడు పురపాలికల్లోనూ గులాబీజెండా ఎగరేయాలన్న పట్టుదలతో టీఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. వరంగల్ లో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతిరాథోడ్‌లు స్థానిక ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్‌లను కలుపుకుని ప్రచారం నిర్వహించగా, కనీసం 60 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. పట్టుదలగా పనిచేస్తోంది. ఇక కాంగ్రెస్ తరుపున కొండా దంపతులు ప్రచారం నిర్వహించగా, బీజేపీ తరుపున మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి స్థానికంగానే మకాం వేసి ఎన్నికల పరిస్థితిని పర్యవేక్షించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌లు గట్టి ప్రచారం నిర్వహించారు. ఇక్కడ బీజేపీ కూడా గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తోంది. గ్రేటర్ వరంగల్‌లో మొత్తం 66 డివిజన్లలో పోలింగ్ జరగనుండగా, నగర పరిధిలో 6,53,240 మంది ఓటర్లు ఉన్నారు. ఖమ్మం కార్పొ రేషన్‌లో 60 డివిజన్లకు పోలింగ్ జరగనుండగా, 251 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక్కడ అటు టీఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల, అచ్చంపేట, కొత్తూ రుతో పాటు నకిరేకల్, సిద్దిపేట మునిసిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సిద్దిపేటలో హరీష్ మేనియా ఏకపక్ష విజయం అందిస్తుందన్న అంచనాలున్నాయి. ఇక్కడ 43 డివిజన్లు ఉన్నాయి.

కొవిడ్ నిబంధనల నడుమ

కొవిడ్ నిబంధనల నడుమ పోలింగ్ జరగనుంది. కార్పొరేషన్, మునిసిపల్ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ మే 3న చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని లింగోజిగూడ డివిజన్ ఉప ఎన్నిక జరుగు తుండగా, బీజేపీ సిట్టింగ్ డివిజన్‌లో టీఆర్ఎస్ మద్దతునిస్తోంది. ఇక్కడ బీజేపీతో కాంగ్రెస్ పోటీపడుతోంది.

ప్రజల ప్రాణాలు కంటే... ఎన్నికలెక్కువా?

(మొదటిపేజీ తరువాయి)

ఆకాశంలో ఉంటున్నారని అని కూడా కోర్టు వ్యాఖ్యానించింది. కొన్ని మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఇంకా సమయం ఉండగా, అలాంటప్పుడు ముందుగానే ఎందుకు నిర్వహించాల్సి వస్తోందని ప్రశ్నించింది. ఎన్నికలు వాయిదా వేయాలన్న ఉద్దేశ్యం లేనందున పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కోర్టు సూచించింది. పోలింగ్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలని, వైరస్ వ్యాప్తి లేకుండా చూసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. ఎన్నికల సంఘం కార్యదర్శి వివరణ ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఏకాభిప్రాయంతోనే ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరిలోనే కరోనా సెకండ్ వేవ్ మొదలైందని, అలాంటప్పుడు ఏప్రిల్‌లో నోటిఫికేషన్ ఎందుకు ఇచ్చారని కోర్టు నిలదీసింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిన తర్వాత ప్రభుత్వాన్ని అడగాల్సిన అవసరం ఏముచ్చిందని నిలదీసింది. ఎన్నికలు వాయిదా వేయడానికి ఎన్నికల సంఘానికి స్వతంత్ర నిర్ణయం తీసుకునే అధికారం లేదా అని అడిగింది. మీరిస్తున్న వివరణ సంతృప్తికరంగా లేదని కోర్టు మొట్టికాయలు వేసింది. అసలు ఎన్నికలకు వెళ్లాల్సిన సమయం కాదు, అయినా సరే ఎన్నికలకు వెళ్లినందున కనీసం ప్రచార సమయాన్ని అయినా కుదిస్తే బాగుండేది, అదీ చేయలేదని కోర్టు అసంతృప్తి వ్యక్తంచేసింది. ప్రభుత్వ యంత్రాంగం కరోనా నియంత్రణ కర్తవ్యాన్ని పక్కకుపెట్టి ఎన్నికల పన్నుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

మరోసారి కేసీఆర్‌కు పరీక్షలు

- ఆర్టీపీసీఆర్ టెస్ట్‌లో రాని ఖచ్చిత ఫలితం
- రెండు మూడు రోజుల తర్వాత.. మళ్లీ ఆర్టీపీసీఆర్ టెస్ట్
- యాంటిజెన్, ఆర్టీపీసీఆర్ టెస్ట్‌లలో మిశ్రమ ఫలితాలు
- పూర్తి ఆరోగ్యంగా సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మరో రెండు, మూడురోజులు ఐసోలేషన్‌లో ఉండే అవకాశం ఉంది. బుధవారం నిర్వహించిన యాంటిజెన్ పరీక్షలో నెగిటివ్ రాగా, ఆర్టీపీసీఆర్ టెస్ట్‌లో మిశ్రమఫలితం వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఆర్టీపీసీఆర్ టెస్ట్‌లో ఖచ్చిత ఫలితం రాలేదని, ఒక్కోసారి వైరస్ తగ్గుముఖం పడుతున్న క్రమంలో ఇలాంటి ఫలితాలు రావచ్చని సీఎం వ్యక్తిగత వైద్యులు డాక్టర్ ఎంవీ రావు తెలిపారు. సీఎం కేసీఆర్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని, రెండు.. మూడురోజుల్లో మరోసారి ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. యాంటిజెన్ టెస్ట్‌లో నెగెటివ్ వచ్చిన నేపథ్యంలో ఆర్టీపీసీఆర్‌లోనూ నెగిటివ్ వస్తే.. శుక్రవారం సీఎం విధులకు హాజరవుతారని, సమీక్షలు చేస్తారని ప్రచారం జరిగా, అనూహ్యంగా ఆర్టీపీసీఆర్‌లో మిశ్రమ ఫలితం రావడంతో మరో రెండు, మూడురోజులు ఐసోలేషన్‌లోనే ఉండే అవకాశముంది. వ్యవసాయ క్షేత్రం వద్ద ప్రత్యేక వైద్యబృందం సీఎం పర్యవేక్షణకు నిరంతరం అందుబాటులో ఉంటోంది.

గులాబీ సాగరమే



- కారుదే జోరన్న ఎగ్జిట్‌పోల్స్
- టీఆర్ఎస్.. కాంగ్రెస్‌ల మధ్యే పోటీ
- కమలం గల్లంతే
- సర్వేల సంస్థలదీ ఒకే మాట

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో కారుదే జోరు అని ఎగ్జిట్ పోల్స్ తేల్చి చెప్పాయి. సాగర్‌లో మరోసారి కేసీఆర్ మ్యాజిక్ పని చేసిందని, కాంగ్రెస్ దిగ్గజ నేత జానారెడ్డికి మరోసారి చుక్కెదురు తప్పదని సర్వేల సంస్థలు ప్రకటించాయి. 2.20 లక్షల ఓటర్లున్న నియోజకవర్గంలో దాదాపు 2లక్షల ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ సరళిని బట్టి కనీసం 20 వేల మెజారిటీతో గెలుస్తామని టీఆర్ఎస్ నేతలు ఆదేరోజు ధీమా వ్యక్తం చేశారు. సర్వే సంస్థలు కూడా "కారుదే టాప్ గేర్" అంటున్నాయి. మే 2న అధికారికంగా ఈవీఎంలు తెరిస్తే గానీ అసలు లెక్కలు తేలవు. దుబ్బాక, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఓటమి తర్వాత టీఆర్ఎస్ నాగార్జునసాగర్‌పై ప్రత్యేక దృష్టి సారించింది, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ఎన్నికల వ్యూహాలను అమలుపరిచారు. నాగార్జున సాగర్ కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డికి పెట్టని కోట. ఆయన సొంత నియోజక వర్గం కావడంతో టీఆర్ఎస్‌ను కాంగ్రెస్ గట్టిగానే ఢీకొట్టింది. అయితే ఓటర్లు మాత్రం టీఆర్ఎస్ కే పట్టం కట్టారని ఎగ్జిట్‌పోల్స్ తేల్చాయి. బీజేపీ అంచనాలు తారుమారు అయినట్లు తెలుస్తోంది. నాగార్జునసాగర్ ఉపఎన్నికకు సంబంధించి 'పబ్లిక్ పల్స్' తో పాటు ఆరా, మిషన్ చాణక్య సంస్థలు పోస్ట్‌పోల్ సర్వేలు నిర్వహించాయి. పబ్లిక్ పల్స్ సర్వే ప్రకారం టీఆర్ఎస్ పార్టీకి 48.5 ఓట్ల శాతం దక్కుతుందని తేలింది. కాంగ్రెస్ పార్టీకి 43.8 శాతం ఓట్లు వస్తాయని పబ్లిక్ పల్స్ తెల్చింది. బీజేపీకి కేవలం 4.5 శాతం మాత్రమే వస్తాయని అంచనా వేసింది. ఇతరులకు 3.2 శాతం ఓట్లు వస్తాయని తెలిపింది.

ఆరా, మిషన్ చాణక్య కూడా..

ఆరా, మిషన్ చాణక్య సంస్థలు కూడా పోస్ట్‌పోల్ సర్వేలు నిర్వహించాయి. ఈ సర్వే సంస్థలు కూడా టీఆర్ఎస్ పార్టీదే అధికారమని తేల్చాయి. మిషన్ చాణక్య సంస్థ టీఆర్ఎస్‌కు 49.24, కాంగ్రెస్‌కు 37.92శాతం ఓట్లు వస్తాయని తెల్చగా, ఆరా సంస్థ టీఆర్ఎస్‌కు 50.48, కాంగ్రెస్‌కు 39.93 శాతం ఓట్లు వస్తాయని ఆయా సంస్థలు తెల్చాయి. ఓటరనాడి టీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉందని ప్రకటించాయి. ఇక అన్ని సర్వేల్లోనూ బీజేపీకి కనీస ఓట్లు రావని తెల్చాయి. కనిష్టంగా 4.5శాతం గరిష్టంగా 7.8శాతం ఓట్లు వస్తాయని తెల్చాయి. మే 2న జరిగే ఎన్నికల్లో గులాబీసాగరంగా మారుతుందని స్పష్టీకరించింది.

Adani group's meteoric rise on the bourses

The jump in market capitalisation in the past year is not matched by its financial performance

KRISHNA KANT
Mumbai, 29 April

The past 12 months have been of the rise of the Adani group. Once a medium-sized group based out of Ahmedabad, Adani's companies now have the third-biggest market capitalisation among family-owned businesses in India after Tatas and Reliance Industries. This has made the group owners and promoters — the Gautam Adani family — the second wealthiest in business in India, ahead of older and well-established industrial families.

Most of the gains to the group accrued in the past one year. The combined market capitalisation of six Adani group companies is up nearly 455 per cent since the end of March 2020 against an 80 per cent rise in the combined market capitalisation of the country's top 1,000 listed firms. The Adani group companies now have a combined market capitalisation of around ₹7.3 trillion, up from ₹1.31 trillion at the end of March 20.

The group accounted for 7.3 per cent of the incremental rise in the market capitalisation of all companies in the past year even though it had 1.2 per cent share in the overall market cap at the end of March last year. All six Adani group companies outperformed the broader market in the last 12 months. This makes Adani the most successful business group in the country, at least in terms of stock market performance.

The group companies now lead the market capitalisation league table in sectors such as ports, power generation, gas distribution and transmission, and power transmission and distribution, ahead of incumbents in both public and private sector.

But the group's finances are still to catch up. The group reported consolidated revenues of ₹1.02 trillion and net profits of ₹3,781 crore during FY20. This makes Adani the sixth largest industrial group in terms of revenues behind Mahindra and eighth largest in terms of profits behind Hindujas. At ₹2.12 trillion at the end of FY20, Adani group assets were eighth biggest in the country behind L&T group but ahead of Mahindra's.

However, the stratospheric rise in the Adani companies' market capitalisation has little to do with the companies' financial performance; it's more a bet on growth potential. "Many analysts expect a sharp jump in group revenues and profits by FY25 or FY26, thanks to a slew of licences and infrastructure assets won by the group companies in the last three years," said an analyst on the condition of anonymity.

In the last two years, the group has acquired infrastructure assets worth nearly ₹50,000 crore in the ports, power and airport sectors. Most of these assets were acquired from financially beleaguered promoters, making Adani a buyer of last resort in the infra space (*see chart*). The spree of asset acquisition by the group is yet to translate into faster growth for the group. The combined revenues of the listed Adani group companies were down 5.7 per cent during the trailing 12 months ending December 2020, while net profit was down 3.9 per cent. This is not very different from the financial performance of the rest of India Inc. For comparison, the combined revenues of all listed companies were down 7.6 per cent year-on-year and net profit was down 3.4 per cent in the same period.

Some analysts say the curb on imports under the Atmanirbhar Bharat initiative is also negative for the ports and coal trading businesses, which are the group's biggest cash cow

The Adani group companies' financial ratios are not very different from rest of India Inc either. Adani group companies reported return on equity (RoE) of around 9.4 per cent during the first nine months of FY21, slightly less than 9.7 per cent RoE for Sensex companies.

The group is also among one of the country's most indebted groups. Total borrowings were up 14.3 per cent year-on-year in the first half of FY21 to ₹1.25 trillion, while all financial liabilities were up 18 per cent to ₹1.41 trillion. This translated into gross debt to equity ratio of 1.8x for the group, up from 1.7x at the end of September 2019 (or H1FY20).

Many analysts feel that the sharp rally in Adani stocks is a classic case of irrational exuberance amplified by the group's ability to bag large infrastructure assets in recent years. For example, at ₹1.28 trillion, Adani Total Gas market capitalisation is just a notch below the combined market capitalisation of the five biggest gas companies in India — Indraprastha Gas, Petronet LNG, Gujarat Gas, Mahanagar Gas and Gujarat State Petronet. However, Adani Total Gas net profits in FY20 was just 5 per cent of the combined net profit of these five companies. In August 2018, Adani Gas won rights to retail piped natural gas in 11 circles in the country — the most among all the bidders.

The period also saw French energy major Total SE picking up a minority stake in two Adani group companies for nearly ₹23,000 crore.

Similarly, Adani Green Energy is now the country's top power company in terms of market capitalisation, ahead of NTPC, Power Grid Corporation and Tata Power despite reporting a fraction of their revenues and profits.

In the past three years, the group has bagged seven airports, including the lucrative Mumbai International Airport, acquired two major ports worth ₹16,000 crore and power assets worth nearly ₹24,000, crore including Mumbai's power, generation and distribution business.

Analysts, however, warn that it may be risky for investors to bet on the group's future. "Investors have rewarded Adani for its pace of asset creation and purchases in the infra space, but all these assets come with liabilities. There is a big risk that many of these may earn sub-optimal returns given the economic slowdown in India post-Covid-19," says an analyst.

A questionnaire sent to the company remained unanswered when this report went to press.

In the last five-years (FY15-20), Adani group companies' combined revenues have grown at a compounded annual rate (CAGR) of 9.3 per cent, while the net profit grew at a CAGR of 14.3 per cent during the period. In the same period, group assets grew at a CAGR of 11 per cent to reach ₹2.12 trillion at the end of March 20, up from ₹1.26 trillion at the end of March 2015.

Some analysts also say the restriction on imports under the Atmanirbhar Bharat (self-reliant India) initiative is also negative for the ports and coal trading businesses, which are the group's biggest cash cow. Adani Ports & SEZ accounted for nearly 55 per cent of the group net profit in the nine months of FY21.

The group also faces challenges from a series of controversies it has landed in. Early this month, S&P Dow Jones Indices removed Adani Ports & SEZ from its sustainability index following reports of its business ties with Myanmar's military, which staged a coup in February. The Adani Group firm is building a $290-million container port in Myanmar in partnership with a firm allegedly controlled by the military.

Farmers protesting against the new farm laws have also accused the Adani group of being a prime beneficiary of these laws.

In Australia, Adani's Carmichael Coal mining project, which the group acquired in 2014, has been facing protest from local residents and environmentalists. This has forced the group to scale down the project from $16.5 billion to around $2 billion now.

The group's bid to acquire and operate the Thiruvananthapuram and Mangaluru airports is also facing legal challenges.

All these issues suggest that the group's rapid growth trajectory could bear a high risk element as well.

ADANI COs: MOST EXPENSIVE ON THE BOURSES



ADANI GROUP REVENUES & PROFITS



ADANI GROUP: STEADY RISE IN ASSETS & DEBT



*based on Interim and unaudited balance sheet
Source: Capitaline

Compiled by BS Research Bureau

Sorry, Aramco, Reliance just isn't that into you

Saudi Crown Prince Mohammed bin Salman



Reliance chairman Mukesh Ambani

DAVID FICKLING
29 April

Could one of the energy industry's longest-running on-again, off-again romances be catching fire again? Saudi Arabian Crown Prince Mohammed bin Salman seems to think so.

"There are discussions happening right now about a 1 per cent acquisition by one of the leading energy companies in the world" in state-owned Saudi Arabian Oil Co, he said in a local television interview on Tuesday.

Prince Mohammed didn't disclose which company might make the investment, but you don't have to be a Jane Austen protagonist to work out the most likely partner. Reliance Industries Ltd, owner of the world's biggest oil refinery, has been dancing the quadrille with Saudi Aramco for nearly two years. At current prices, 1 per cent of Aramco would be worth about $19 billion — not far off the $15 billion price tag put on 20 per cent of Reliance's energy division, at the time the Saudi company first took an interest in buying a stake in 2019.

A tie-up with Reliance is exactly what Aramco has in mind, the *Financial Times* reported on Wednesday, citing people familiar with the matter. The two companies would initially exchange shares, with cash payments from the Saudis over subsequent years making up the balance of the transaction, the paper reported.

It is a truth universally acknowledged that an Asian company in possession of an oil refinery must be in want of a West Asian strategic investor. In this case, though, it's hard to see the attraction for Reliance's chairman, Mukesh Ambani.

First, consider why the Saudi company is looking to sell a stake in the first place. Back in 2019 when the deal was first mooted, Reliance was in a tough financial spot. Net debt had more than tripled to ₹2.05 trillion ($30 billion) in March that year, from ₹670 billion five years earlier, as the company plowed cash into its fast-growing telecom and internet arm Reliance Jio.

Aramco, meanwhile, was awash with oil cash and expecting to be even more flush after its initial public offering, which eventually raised about $29 billion in December of that year. By offering to put down a 10-figure amount in return for a fifth of Reliance's energy business, Saudi Inc was following a time-honoured tradition of using its bottomless funds to get a strategic midstream or downstream asset in one of its consuming countries. That would put the deal in line with long-standing tie-ups over oil storage in Japan, and a venture proposed earlier in 2019 to build a $10-billion refining complex in northeast China.

How things have changed. Faced with paying an over-generous $75 billion annual dividend, as well as the $69 billion purchase price of state-owned chemicals business Saudi Basic Industries Co — at a time when all its peers are cutting their oil-price forecasts — Aramco is no longer swimming, Scrooge McDuck style, through piles of money. Though funds are hardly tight, they can no longer be treated as limitless.

That Chinese refinery project was put on ice last August, while investments in the US and elsewhere are being wound back, the *Wall Street Journal* reported the following month citing people familiar with the matter. Another $44-billion refinery near Mumbai, in which Aramco and Abu Dhabi National Oil Co would have taken a joint 50 per cent stake, has also ground to a halt. Aramco's most prominent deal this year — the $12.4 billion sale of its pipelines network to EIG Global Energy Partners — saw cash coming into the Saudi business, rather than going out of it.

Reliance's balance sheet has moved in the opposite direction. Investments from Alphabet and Facebook in its Jio business, combined with a rights issue, brought in ₹2.2 trillion last year. That left the company effectively with a net cash position by December. A breakneck pace of growth at Jio will likely cause it to overtake petroleum and chemicals as the biggest contributor to earnings, with or without a stake sale. Right now, Ambani isn't particularly in need of cash. He certainly doesn't need shares in one of his biggest suppliers, least of all when they're locked up on a foreign stock exchange in a currency whose long-standing dollar peg is looking less secure than it once did.

NEWS ANALYSIS

Ambani certainly doesn't need shares in one of his biggest suppliers, least of all when they're locked up on a foreign stock exchange in a currency whose long-standing dollar peg is looking less secure than it once did

Looking at his comments at the time of Reliance's last annual general meeting in July, it's clear that the allure of a conventional petroleum business is rapidly fading: "The catastrophic impact of climate change calls for the legacy energy industry to reinvent itself on a war footing," he said, before committing the company to net-zero carbon emissions by 2035 and promising investments in hydrogen, wind, solar, fuel cells and batteries. Already at the time of Reliance's 2019 talks with Aramco, it was looking to shift from a traditional focus on road fuels into jet kerosene and petrochemicals.

It's important not to overstate how much Reliance is likely to change. The world's biggest oil refinery will continue to earn billions from processing crude and producing chemicals for a long time to come, and Ambani wouldn't be the first fossil-fuel boss to overstate the pace of his green makeover for the sake of some shareholder adulation.

Still, a business that's flush with cash and sees its future in technology and zero-carbon chemicals doesn't really need what Saudi Aramco is offering. If Prince Mohammed wants to seal this betrothal, he's going to have to offer a far more generous dowry. **BLOOMBERG**